



ఎందరో మహానుభావుల త్యాగఫలం..

భారత స్వాతంత్ర్యం

• ఘనంగా పంద్రాగస్టు వేడుకలు • వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



భాగ్యనగర్‌కాలనీలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



కేపీహెచ్‌బీలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష



హరిజనబస్తీలో..

కూకట్‌పల్లి జోన్ పరిధిలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, బస్తీల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేడు ఈ స్వేచ్ఛ స్వతంత్ర భారతదేశమన్నారు. ఆ మహానుభావుల త్యాగం గురించి నేటి యువత తెలుసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించడమే కాకుండా వారు స్వయం సమృద్ధి సాధించి భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని ఆకాంక్షించారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్లలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, కార్పొరేటర్ రోజాదేవి





త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న కాన్నె ప్రకాశ్, మూసాపేట కార్పొరేటర్ మహేందర్



అంజయ్యనగర్‌లో..





రాజేశ్వరి వృద్ధాశ్రమంలో జరిగిన వేడుకల్లో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి

డివిజన్లలో..



మూసాపేట డివిజన్‌లో.. కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్



అల్లాపూర్ డివిజన్‌లో.. కార్పొరేటర్ సబిహా బేగం



ఫతేనగర్ డివిజన్‌లో.. కార్పొరేటర్ సతీష్‌గౌడ్



బాలానగర్ డివిజన్‌లో.. కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



కేపీహెచ్‌బీ డివిజన్‌లో.. కార్పొటర్ శ్రీనివాసరావు



మూసాపేట వార్డు కార్యాలయంలో..

బీజేపీ ఆధ్వర్యంలో..





అల్లాపూర్ డివిజన్, భాగ్యనగర్‌కాలనీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో మాధవరం కాంతరావు, రవికుమార్‌యాదవ్



వివేకానందనగర్‌లో గజ్జల యోగానంద్



స్వాతంత్ర్య దినోత్సవంలో బీజేపీ సీనియర్ నాయకులు

ప్రభుత్వ కార్యాలయాల్లో..



జోనల్ కార్యాలయంలో.. జెడ్‌సీ మమత, అధికారులు



జేఎన్‌టీయూలో... వైస్ చాన్సలర్ కట్టా నరసింహారెడ్డి



బాలానగర్ ఎంఎస్‌ఎంఈ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు



కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో..

కాంగ్రెస్ ఆధ్వర్యంలో



ఆంజనేయనగర్‌చౌరస్తాలో.. సర్వే సత్యనారాయణ



మోతీనగర్ చౌరస్తాలో... గోపిశెట్టి రాఘవేందర్





జెండాను ఆవిష్కరిస్తున్న డా. సత్యం శ్రీరంగం, మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అక్షర, పంచశీల, రవీంద్రభారతి, షైనింగ్‌సీడ్స్, మెగా స్కూల్ విద్యార్థులు



వివేకానందనగర్‌లోని న్యూ ఎరా పాఠశాలలో విద్యార్థుల నృత్య ప్రదర్శన



బాలనగర్ పారిశ్రామిక వాడలో..



కూకట్‌పల్లి టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో..



బాలాజీనగర్‌లో..



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



మూసాపేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తూము శ్రావణ్‌కుమార్



నిజాంపేట్ క్రాస్ రోడ్డులో.. ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

జర్నలిస్టులకు రాందేవ్ రావ్ ఆస్పత్రి రాయితీ కార్డులు

ఆల్విన్‌కాలనీ: జర్నలిస్టులు ఆరోగ్య భద్రత విషయంలో జాగ్రత్త వహించాలని రాందేవ్ రావ్ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ సూచించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావ్ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆధ్వర్యంలో జర్నలిస్టుల కుటుంబసభ్యులకు 50శాతం రాయితీకార్డులను అందజేశారు.



జర్నలిస్టులకు రాయితీ కార్డులను అందజేసిన రాందేవ్ రావ్ ఆస్పత్రి డాక్టర్ కమలాకర్, డాక్టర్ యోబు

◆ ఈ సందర్భంగా డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ... జర్నలిస్టులకు వైద్య రాయితీతో కూడిన వైద్య సేవలను అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ... రాయితీ కార్డుల అవసరం రావొద్దని ఆకాంక్షించారు. అత్యవసర పరిస్థితిలో జర్నలిస్టుల కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక రకాల వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. సూపర్ స్పెషాలిటీ స్థాయిలో ఆస్పత్రిలో వైద్య సదుపాయాలు ఉన్నాయన్నారు. జర్నలిస్టులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

◆ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు 50 శాతంరాయితీ కార్డులను అందించడం పట్ల ఆస్పత్రి వర్గాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కరీం, కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కోటగడ్డ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బంటు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శి విజయ్‌కుమార్, జర్నలిస్టులు నాగరాజు యాదవ్, నవీన్‌రెడ్డి, నవీన్, వేషారెడ్డి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి

భాగ్యనగర్‌కాలనీ: ఎత్తుగా ఉన్న ర్యాంప్‌పై నుంచి క్రిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్‌లో సత్యం (44), భార్య సుధతో నివాసముంటున్నాడు. కూకట్‌పల్లిలోని ఓ ప్రముఖ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్న సత్యం పంచ్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఇటీవల తలకు గాయం కాగా శస్త్ర చికిత్స చేయించుకున్నాడు.తిరిగి డ్యూటీలో జాయిన్ అయ్యాడు. పనిలో భాగంగా ర్యాంపు పైకి వెళ్లి కిందకు వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారీ కింద పడ్డాడు. దీంతో గతంలో శస్త్ర చికిత్స చేయించుకున్న చోట తిరిగి గాయమైంది. తిరిగి కూర్చున్న సత్యం ఇబ్బంది పడుతుండటంతో సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ఓల్డ్ బోయిన్‌పల్లి: సుధా ఫిజియో క్లినిక్ ఆవరణలో బోయిన్‌పల్లి పారామెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దీనికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మాజీ కౌన్సిలర్ మక్కాల నర్సింగ్‌రావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు.

నేడు ఫతేనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర

మూసాపేట: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర బుధవారం ఉదయం గంటలకు ఫతేనగర్ డివిజన్‌లోని భరత్‌నగర్ ఎస్‌పీనగర్ నుంచి ప్రారంభించనున్నారు. కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్ని శాఖల అధికారులతో పాదయాత్ర చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భరత్‌నగర్ (ముత్యాలమ్మ పోచమ్మ గుడి) రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదురుగా, ఎస్‌పీనగర్, జేపీనగర్, ఎల్‌ఐజీ, ఎల్‌ఐజీ2, యువసేనా గ్రౌండ్స్, ఎంఐజీ, హెచ్‌ఐజీ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వీధిలైట్లు ప్రారంభం

ఆల్విన్‌కాలనీ: జీఎస్‌ఆర్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 18 వీధి దీపాలను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు కాశీనాథ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, యాదవ్‌రెడ్డి, ఇస్మాయిల్, గోపాల్‌రెడ్డి, మాణిక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాటినమ్ ఆభరణాల పట్ల పురుషుల్లో ఆసక్తి

సాక్షి,సిటీబ్యూరో: నగరవాసుల్లో మరీ ముఖ్యంగా మగవాళ్లలో ప్లాటినమ్ ఆభరణాలపై ఆసక్తి శరవేగంగా పెరుగుతోందని ప్లాటినమ్ గిల్డ్ ఇంటర్నేషనల్ (పిజిఐ) సంస్థ ప్రతినిధులు తెలిపారు. నగరంలో ప్లాటినమ్ ఆభరణాల కలెక్షన్ విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునికంగా కనిపించేందుకు ప్లాటినమ్ జ్యుయలరీ వేర్ మార్గమన్నారు. తాజా కలెక్షన్‌లో మణికట్టుకు ధరించే ప్లాటినమ్ గిల్డెడ్ ఎసెంట్స్ రిస్ట్‌వేర్, ది ప్లాటినమ్ రోప్ చైన్, బ్లూ క్యూబ్ రింగ్...వంటివి ఉన్నాయని వివరించారు.

మైన్ డైమండ్స్ షో అదుర్స్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని మలబార్ రెండవ షోరూమ్‌లో మంగళవారం 'మైన్ డైమండ్స్ షో'ని ప్రారంభించారు. ఆగస్టు 15 నుంచి 23వ తేదీ వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందని షోరూం హెడ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నామన్నారు. సంస్థ తమ వార్షిక ఆదాయంలో సామాజిక బాధ్యతగా ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారికత, పర్యావరణ రక్షణకు తమ వంతు సాయం అందిస్తుందన్నారు.